APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



కాశ్మీర్ విషయంలో భారత్ విధానం యధాతథం

2 లో..



నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 14 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే

- అది మన సంప్రదాయం..విధానం కూడా
- వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా
- ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సిందూర్ నినాదం
- యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు
- ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన మోడీ
- సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని



**చండీఘడ్- నీలగిరివార్త :**

ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నారన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగు తోందని తెలిపారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ సందర్భంగా సైనికులతో ఆయన మాట్లాడారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమన్నారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ధ్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు.
ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణు బ్లాక్‌మెయిల్‌ను అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశాం. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.. మన విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం

మిగతా 2వ పేజీలో..

# న్యాయదేవతకు గవాయ్!



## భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్

- సుప్రీం కొత్త సీజేఐగా నేడు ప్రమాణస్వీకారం
- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము
- పదవీవరమణ చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా

**న్యూఢిల్లీ - నీలగిరివార్త :**

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీకాలం మంగళవారం తో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యలాపాలు ముగిసిన తర్వాత ఏర్పాటు-చేసిన కార్యక్రమం లో జస్టిస్ ఖన్నా మాట్లాడారు. తదుపరి ఎటువంటి అధికారిక పదవులను చేపట్టనని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థలోనే ఏదైనా చేయాలనుకుంటున్నానని చెప్పారు. మరోవైపు జస్టిస్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా గతేడాది నవంబర్ 11 బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా సమీప బంధువు. 2005లో దిల్లీ హైకోర్టు అదనపు జడ్జీగా నియమితులైన జస్టిస్ ఖన్నా.. ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా ఉన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, నవంబర్ 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టారు. ఖన్నా పదవీవిరమణతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ మే 14న బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నూతన సీజేఐతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీనియారిటీ పరంగా తన తర్వాత స్థానంలో ఉన్న జస్టిస్ గవాయ్ పేరును.. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గతంలోనే సిఫారసు చేయడంతో ప్రభుత్వం



జస్టిస్ సంజీవ్ ఖన్నా

మిగతా 2వ పేజీలో..



# చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

- గ్రూప్ ఫోటోలు దిగిన అందాల అతివలు
- లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు

**హైదరాబాద్ - నీలగిరివార్త :**

ప్రపంచ సుందరీమణులు మంగళవారం సాయంతరి హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు. చార్మినార్ దగ్గర 109 దేశాల అందగత్తెలకు రెడ్ కార్పెట్ తో.. సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతంతో స్వాగతం పలికారు. చార్మినార్ అందాలను, చుట్టుపక్కల ప్రాంతాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. ఆ తర్వాత చార్మినార్ దగ్గర ప్రత్యేక ఫోటో షూట్‌నిర్వహించారు. లాడ్ బజార్ లోని తొమ్మిది ప్రముఖ దుకాణాల్లో ఈ సుందరీమణులు షాపింగ్ చేసారు. గాజులు, ముత్యాల హారాలు, ఇంకా అలంకరణ వస్తువులు కొనుగోలు చేయడమే కాక.. అక్కడే గాజులు తయారీ విధానాన్ని కూడా స్వయంగా వీరు పరిశీలించారు. నాలుగు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూప్ రెండు షాప్ లలో షాపింగ్ చేసేలా ఏర్పాట్లు-చేశారు. అనంతరం చార్మినార్ నుంచి చౌమహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. హెరిటేజ్ వాక్ కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ విధించారు. పహెల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాతబస్తీ వీధులన్నీ పోలీసులు అదుపులోకి

మిగతా 2వ పేజీలో..



# ఆసుపత్రుల నిర్మాణంలో ఆలస్యం

## అధికారుల తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం ఆలస్యం అవుతుండడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. కుంటిసాకులతో నిర్మాణాలను ఆలస్యం చేయడంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంట్రాక్టర్లతో పని చేయించడం కూడా రాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలపై మంత్రిసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు వికాస్ రాజ్, హరి చందన, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సనత్ నగర్ లో ఆస్పత్రిని జూన్ 2వ తేదీన ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం టార్గెట్ గా పెట్టుకున్నా.. పనులు ఎందుకు వేగంగా కొనసాగడం లేదని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఎప్పటి వరకు 5 సూపర్ స్పెషాలిటీ- ఆసుపత్రులు

మిగతా 2వ పేజీలో..



# సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు

- విద్యా సంవత్సరానికి ముందే ఏర్పాట్లు
- అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్ :**

సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. విద్యార్థులకు అందించే కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని ఆయన అన్నారు. మంగళవారం సచివాలయంలో సీఎస్ రామకృష్ణారావు అధ్యక్షతన రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ- వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. రాష్ట్రంలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ- వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్,

మిగతా 2వ పేజీలో..

# ధరణి వర్సెస్ భూ భారతి?

## ఈ రెండింటి మధ్య ఉన్న తేడాలేంటి?

- భూ భారతి రూపకర్త భూమి సునీల్ మీడియాతో సమగ్ర వివరణ
- రైతులకు రెండింటిలో ఏ చట్టం వల్ల మేలు చేకూరుతుంది?
- భూ భారతి -ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు(సెక్షన్ -4 )
- భూభారతి చట్టం ఏ భూములకు వర్తిస్తుంది?( సెక్షన్ 3 )
- భూభారతి పోర్టల్‌లో నిర్దేశించిన నమూనాలో మ్యుటేషన్ ప్రక్రియ
- గతంలో భూమి హక్కుల రికార్డులు మార్పు చేసిన చట్టాలు
- ధరణి చట్టంలో అనేక లోపాల సవరణకు కల్పించని అవకాశం.
- భూభారతి హక్కులరికార్డు చట్టంలో నిర్దేశించిన కీలక అంశాలు




**చెన్నూరి అన్వేషి - (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సర్కార్ తీసుకొచ్చిన ధరణి వల్ల ఎంతో నష్టపోయామని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి పై రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మరి త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి రానున్న భూ భారతిపై రైతులకున్న అనేక సందేహాలను భూ భారతి రూపకర్త భూమి సునీల్ సమగ్రంగా నివృత్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తీసుకొచ్చిన ధరణి కాదని తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి అనే కొత్త చట్టాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే! కొత్తగా తీసుకొచ్చిన ఆర్‌వోఆర్ 2025 చట్టంలో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, రికార్డ్ ఆఫ్ రైట్స్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూములకు సంబంధించిన సమగ్ర వివరాలను పొందుపరిచారు. ఈ క్రమంలో ధరణి, భూ భారతి మధ్య ఉన్న తేడాలేంటి? అన్నదాతలకు ఏది మేలు చేస్తుంది? భూ భారతి చట్టం ఏ భూములకు వర్తిస్తుంది? రికార్డుల నకలు పొందడం ఎలా? రైతులకు రెండింటిలో ఏ చట్టం వల్ల మేలు చేకూరుతుంది?

**రికార్డ్ ఆఫ్ రైట్స్ - భూమి హక్కుల రికార్డు**

భూమిపై ఎవరికి, ఎలాంటి హక్కులు ఉన్నాయో తెలిపే రికార్డు. గ్రామాల వారీగా ఆ గ్రామంలో ఉన్న భూమి యజమానులు వారు కలిగి ఉన్న భూమి వివరాలను తెలిపే రికార్డు ఇది. అందుకే దీన్ని భూయజమానుల రికార్డు అని కూడా అనొచ్చు. ఈ రికార్డులో పేరు ఉన్న వారికే భూ యజమాన్య హక్కు పత్రం, పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారు. ఆర్‌వోఆర్‌లో ఎవరి పేరు ఉంటే వారే భూమి యజమానిగా పరిగణించబడుతారు. భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ రికార్డు ఆధారంగానే జరుగుతుంది. ప్రభుత్వం రైతులకు అందించే ఏ మేలైన ఈ రికార్డు ప్రకారమే అందజేయబడుతాయి. అందుకే ఆర్‌వోఆర్ చాలా కీలకమైన భూమి రికార్డు. గతంలో భూమి హక్కుల రికార్డులు మార్పు చేసిన చట్టాలు

**ఖాస్రా పహాణి :** హైదరాబాద్ రాష్ట్రంలో 1948లో చేసిన ఆర్‌వోఆర్ చట్టం కింద హక్కుల రికార్డుగా ప్రకటించబడింది.

**1బీ రిజిస్టర్ :** ఉమ్మడి రాష్ట్రంలో 1971లో చేసిన ఆర్‌వోఆర్ చట్టం కింద రూపొందించబడింది.

**ధరణి:** 1బీ రిజిస్టర్‌నే 2017లో నిర్వహించిన భూ రికార్డుల ప్రక్షాళన(ఎల్ఆర్‌యూపీ) కార్యక్రమం ద్వారా సవరించి ధరణిలో పొందుపరిచారు. 2020లో చేసిన ఆర్‌వోఆర్ చట్టం కింద ధరణినే హక్కుల రికార్డుగా ప్రకటించారు. భూ భారతి ఆర్‌వోఆర్ 2025 చట్టం కింద హక్కుల రికార్డు ఆర్‌వోఆర్ చట్టాల ప్రధాన ఉద్దేశ్యం హక్కుల రికార్డును రూపొందించడం, భూమిపై హక్కులు సంక్రమించినప్పుడు ఆ రికార్డులో మార్పులు చేయడం.
1. భూమి హక్కుల

మిగతా 2వ పేజీలో..



# నేను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను

- కెసిఆర్ ఆదేశాలు తు.చ తప్పకుండా పాటిస్తా
- కెటిఆర్‌ను పార్టీ అధ్యక్షుడిని చేసినా అనుసరిస్తా
- పార్టీ మారడం అన్న ప్రచారంలో నిజం లేదు: హరీష్

**హైదరాబాద్- నీలగిరివార్త :**

భారాసలో ఎలాంటి విభేదాలు లేవని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను. కేసీఆర్ తర్వాత కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తా. గతంలో కూడా ఈ అంశంపై చాలాసార్లు స్పష్టత ఇచ్చా. కార్యకర్తగా కేసీఆర్, పార్టీ ఆదేశాలను పూర్తిగా పాటిస్తా. కేసీఆర్ నిర్ణయాలకు పూర్తిగా కట్టుబడి ఉంటానని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కార్యకర్తగా

మిగతా 2వ పేజీలో..

## ధాన్యం కుప్పలపై టార్పాలిన్ కప్పాలి: అదనపు కలెక్టర్ సూచన





కామారెడ్డి మే 13 (నీలగిరి వార్త)

కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని కోమటిపల్లి, పోతాయిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వాతావరణ శాఖ సూచనల మేరకు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రైతులు తమ ధాన్యం కుప్పలపై టార్పాలిన్ షీట్లను తప్పనిసరిగా కప్పాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు టార్పాలిన్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని, రైతులకు ముందస్తు సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. ధాన్యం తూకాల్లో ఎలాంటి వ్యత్యాసం రాకుండా చూసుకోవాలని, ఈ విషయంలో హమాలీలకు తగిన సూచనలు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో వ్యక్తి ఉరి వేసుకొని మృతి

కామారెడ్డి మే 13 (నీలగిరి వార్త)



కామారెడ్డి బతుకమ్మ కుంటలో నివాసం ఉండే సయ్యద్ గౌస్ (56) అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన కామారెడ్డి పట్టణంలో చోటు చేసుకుంది. ఈ విషయాన్ని కామారెడ్డి పట్టణ పోలీసులు ఓ ప్రకటనలో తెలిపారు. సయ్యద్ గౌస్ గతంలో పెద్ద కొడపగల్ గ్రామం నుండి వచ్చి, ప్రస్తుతం కామారెడ్డిలో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబంతో కలిసి జీవించేవాడు. అయితే ఇటీవల కాలంలో అతను పని చేయక మద్యానికి బానిసగా మారాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మే 12వ తేదీ రాత్రి సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో, గది సజ్జలో ఉన్న ఇనుప కొక్కేనికి లుంగీతో ఉరివేసుకొని గౌస్ తన ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటనపై మృతుడి భార్య రహీమా బేగం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని పోలీసులు వెల్లడించారు.

## ఆంజనేయ ఆలయంలో ఘనంగా వారాహీ హెూమం

**విశ్వశాంతికై వారాహీ వ్రతం**

**దేశ పౌరులు యుద్ధవీరులవ్వాలి**

**కేరళ మహా తంత్రి ప్రదీప్ కుమార్ పిలుపు.**



నర్సంపేట నీలగిరి వార్త.

మంగళవారం సాయంత్రం 7 గంటలకు సర్వాపురం నర్సంపేట గ్రామం లోని ఆంజనేయ స్వామి ఆలయంలో రెండవ రోజున దేవాలయంలో విశ్వశాంతికై మహా శాస్త్ర తంత్రి కేరళ తాంత్రిక ఆచార్యన్ బ్రహ్మశ్రీ కే. ప్రదీప్ కుమార్ తంత్రి కేరళ సంప్రదాయ తంతు మేళా భాజా భజన్త్రీల మధ్య వారాహీ హెూమ క్రతువు రూత్వికుల ఆధ్వర్యంలో భక్తుల మధ్య హెూమాది క్రతువు పూర్తి చేశారు, ఇట్టి ఆధ్యాత్మిక వేడుకల్లో వికాస తరంగిణి ఉమ్మడి నర్సంపేట వారి సర్వాపురం మహిళా భక్తులచే శ్రీ లక్ష్మీ విష్ణు సహస్రనామ పారాయణము ఘనంగా చేశారు, పాక్ భరత్ సరిహద్దుల యుద్ధ మేఘాలు దృష్ట్యా త్రివిద దలాలకు విజయం చేకూరాలని ప్రతి భారతీయ పౌరుడు పౌరుషం తో శత్రువు ఓడించాలని అప్పుడే మనకి జయం కలుగుతుందని ఐకమత్యం తో అన్ని సాధించవచ్చని తంత్రి శ్రీ ప్రశదీప్ ఆచార్య పిలుపునిచ్చారు... అనంతరం తీర్థ ప్రసాద వితరణ తో కార్యక్రమం సుసంపన్నం ఐనది.

## ఇంటర్, పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష

కామారెడ్డి మే 13 (నీలగిరి వార్త)



మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్, పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 22 నుండి 29 వరకు 30 పరీక్ష కేంద్రాలలో నిర్వహించబడనున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, రెండవ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. జిల్లాలో 5088 మంది మొదటి సంవత్సరం, 3873 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు హాజరు కానున్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుండి 6వ తేదీ వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు ఒకే కేంద్రంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి 13వ తేదీ వరకు మూడు కేంద్రాలలో, ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించనున్నాయి. ఇందులో 695 మంది విద్యార్థులు పాల్గొననున్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లను నియమించాలని కలెక్టర్ సూచించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్.ఎస్.లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలని, సెల్‌ఫోన్‌లు అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల్లో మెడికల్ కిట్‌లు, ఒఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని, అవసరమైతే ఎఎన్ఎంలను నియమించాలని తెలిపారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆయా రూట్లలో ఆర్టీసీ బస్సులు నడిపించాలన్నారు.

## పోలీసుల నిఘా నీడలో ప్రపంచ సుందరీమణుల పర్యటన





**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పోలీసుల భారీ భద్రతల నడుమ ప్రపంచ సుందరీమణుల రేపటి పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్ల్డ్ పోటీలకు సంబంధించి హెరిటేజ్ పర్యటనలో భాగంగా రేపు హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం వున్న సిసి కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా వారి భద్రత కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వేయి మందికి పైగా పోలీసులు ఇందుకు వినియోగించడం జరుగుతోందని ఇందులో ముగ్గురు డిసిపిలు, ఒక అదనపు డిసిపిలు, 11ఏసిపిలు, 32మంది ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు 81ఏఎస్ఐ/హెడ్‌కానిస్టేబుళ్ళు 155 కానిస్టేబుళ్ళు 325, మహిళా పోలీస్ సిబ్బంది 106, హెూంగార్డ్స్ 210తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండంతో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

## వివిధ దేశాల సుందరీమణుల రాకకు గ్రేటర్ వరంగల్ ముస్తాబు

**సుందరీమణుల రాక ఏర్పాట్లను ఖిలా వరంగల్ లో పరిశీలించిన మేయర్, కలెక్టర్, కుడా చైర్మన్, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్, కల్చరల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ**

**వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ ను సందర్శించనున్న వివిధ దేశాల సుందరీమణులు**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు గ్రేటర్ వరంగల్ నగరానికి బుధవారం వస్తున్న సందర్భంగా మంగళవారం రాత్రి నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్. డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, కల్చరల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఖిలా వరంగల్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ప్రపంచ సుందరి పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని చారిత్రక, వారసత్వ, పర్యాటక ప్రదేశాల సందర్శనకు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు రానున్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని ప్రముఖ దేవాలయమైన వేయి స్తంభాల గుడి, ఫోర్ట్ వరంగల్ ను సందర్శించేందుకు రాజధాని నగరం హైదరాబాద్ నుండి బుధవారం వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హనుమకొండకు చేరుకుంటారు. ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న హైదరాబాద్ నుండి వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు నేరుగా హనుమకొండలోని హరిత కాకతీయ హెూటల్‌కు బుధవారం సాయంత్రం 4: 35 గంటలకు చేరుకుంటారు. హరిత కాకతీయ వద్ద వివిధ దేశాలకు చెందిన సుందరీమణులకు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా బతుకమ్మ, సంగీత వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలుకుతారు.

బుధవారం సాయంత్రం 5:25 గంటలకు హెూటల్ హరిత కాకతీయ నుండి బయలుదేరి వేయి స్తంభాల గుడికి చేరుకుంటారు. అక్కడ ఆలయ సందర్శన అనంతరం సాయంత్రం 6:25 గంటలకు ఫోర్ట్ వరంగల్ కు బయలుదేరుతారు. ఫోర్టు వరంగల్‌లో ఏర్పాటుచేసిన ఫ్లి మార్కెట్ ను సందర్శన, కాకతీయ శిల్పాల వద్ద ఫోటో షూట్, సౌండ్ అండ్ లైట్, పెరిణి శివ తాండవం, రాణి రుద్రమ సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం 7:35 బయలుదేరి హరిత కాకతీయ హెూటల్ కు చేరుకుంటారు. హరిత కాకతీయలో డిన్నర్ అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్తారు.

చారిత్రక నగరమైన వరంగల్ లోని ప్రముఖ దేవాలయమైన వేయి స్తంభాల గుడి, ఫోర్ట్ వరంగల్ ను ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు సందర్శిస్తున్న నేపథ్యంలో వరంగల్ ఖ్యాతి విశ్వవ్యాప్తం కానుంది. వరంగల్ నగరానికి సుందరీమణుల రాక నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు, ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ ప్రతినిధులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

## డీసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

డీసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళ వారం బల్దియా పరిధి లోని 14 22 డివిజన్ పరిధిలో మేయర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి శానిటేషన్ డీసిల్టింగ్ పనుల పురోగతిని పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు

ఈ సందర్భం గా పోచమ్మ జంక్షన్ లో పర్యటించిన మేయర్ అధికారులకు సూచనలు చేస్తూ జంక్షన్ ను సుందరం గా తీర్చి దిద్దాలని దేశాయి పేట డౌన్ ప్రాంతం లో పర్యటించి నీటి లీకేజీ నీ పరిశీలించిన మేయర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచన లు చేస్తూ ఈ ప్రాంతం లో లీకేజీ లు లేకుండా శాశ్వత పరిష్కారం చూడాలని కొబ్బరి బొండాలు విక్రయదారుడు తో మాట్లాడే క్రమంలో వినియోగించిన బోండాలను అక్కడే వేయడాన్ని గమనించి బొండాలు కో కో పిట్ యూనిట్ కు తరలించేలా చూడాలని ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. డ్రైన్ ల మీద డబ్బాలు ఉన్నాయని వెంటనే వాటిని తొలగించి సిల్ట్ తొలగించాలని అన్నారు. కోట చెరువు యూ టి వద్ద కొనసాగుతున్న డీసిల్టింగ్ పనులను పరిశీలించి వేగవంతం గా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు కావేటి కవిత బస్వరాజు కుమార స్వామి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి



డి ఈ లు రంగారావు కృష్ణ మూర్తి టి పి ఎస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 15 న రాజన్న ఆలయం మూసివేయట్లేదు రాజన్న ఆలయంపై వస్తున్న వదంతులను నమ్మొద్దు

**భీమేశ్వరాలయంలో దర్శనాలతో పాటు అన్ని మొక్కుబడులు తీర్చుకునే విధంగా వెసులుబాటు కల్పిస్తాం**

**అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాకే మూసివేత పై తేదీ ఖరారు చేస్తాం**

**మీడియా సమావేశంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పేదల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం మూసివేత పై వస్తున్న వార్తలు అవాస్తవం అని ఈవో వినోద్ రెడ్డి మీడియా సమావేశంలో మంగళవారం క్లారిటీ ఇచ్చారు. వచ్చేనెల జూన్ 15న ఆలయం మూసి వేస్తున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని, ఎవరు కూడా నమ్మవద్దని, అది కేవలం అంచనా వేసిన తేదీ మాత్రమే ఖచ్చితమైన తేదీని ఖరారు చేయలేదని వారు స్పష్టం చేశారు. రాజన్న ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడితే ముందుగా వచ్చేటటువంటి భక్తులకు భీమేశ్వర ఆలయంలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేసిన తర్వాతే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వివరించారు. శృంగేరి పీఠాధిపతి అనుమతులు, దేవాదాయ ధర్మదాయ శాఖ సలహాలు సూచనలు, రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటు, స్థానిక ఎమ్మెల్యే కృషితో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబోతున్నట్లు దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆలయ నిర్మాణ పనులు ఎప్పుడు చేపడతామన్నది మరికొద్ది రోజుల్లోనే మీడియా ముందు స్పష్టత ఇస్తామని ఆయన వ్యాఖ్యానించారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్





నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో గత 20 సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గ పేదలు సొంత ఇంటి కల కలగనే మిగిలి పోయింది. గత ప్రభుత్వ పాలకుల అసమర్ధ పాలన వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయి. అందులో భాగంగా ఈరోజు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 7వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పది మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ , పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా ముందడుగు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ ప్రజలకు సొంత ఇంటి ఉండడం ఒక కల. ప్రజలు అందరు తమకు సొంత ఇల్లు ఉండాలని కోరుకుంటారు. ఈరోజు 10 మంది లబ్ధిదారులకు సొంత ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ చేసినందుకు %ం% మంజురు పత్రాలను అందించినందుకు చాల సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు, ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గరీబోళ్ల దేవుడు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ అని తెలిపిన ఫ్యాక్ట్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని ఏడో వార్డులో ఇందిరమ్మ ఇల్లు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ తో పాటు ఎల్లారెడ్డి ఫ్యాక్ట్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే పేదల పెన్నిధి పేదల పక్షపాతి అని ఇప్పటివరకు ఏ నాయకుడు కూడా నిరుపేదలకు గూడు లేకపోతే పాములు విష కీటకాలతో సహవాసం చేసేవారు అని . వారి కష్టాన్ని చూసిన మన నాయకుడు మదన్మోహన్ వాటి నుంచి రక్షణ కోసం ప్రతి గరీబ్ గాని కోసం ఇల్లు ఉండాలని సంకల్పంతో ముందు సాగుతున్న నాయకుడని అందులో భాగంగానే ఈరోజు ఏడో వార్డులో గరీబ్ గాలకు ఇందిరమ్మ ఇల్లు పట్టలు పంపిణీ చేయడం జరిగిందని ప్రశాంత్ గౌడ్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతకుల వినోద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అశెమొల్ల సాయిబాబా , వెల్లుట్ల సంతోష్ కుమార్, గాడే తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పప్పు వెంకన్న పలువురు నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పథకాల ప్రచారంలో వైఫల్యం

**కాంగ్రెస్ పార్టీ గ్రూప్ రాజకీయాలు ప్రజల్లో అయోమయం**







రాజంపేట మే 13 (నీలగిరి వార్త)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ నాయకులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, కామారెడ్డి మరియు ఎల్లారెడ్డి నియోజకవర్గాల మధ్యగల రాజంపేట మండలంలో మాత్రం ఈ ప్రచార కార్యక్రమాలు తేడా పడుతున్నాయి. పార్టీ నాయకుల మధ్య తీవ్ర అంతర్గత విభేదాలు, సమన్వయ లోపం స్పష్టమవుతోంది. రాజంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ నాలుగు గ్రూపులుగా విభజించబడగా, మహమ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, మదన్ మోహన్ రావు, తలా తలపు తొక్కుతూ, ఒక్కొక్కరు తమతమ గ్రూప్‌లకు మాత్రమే పని చేస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజల్లో అయోమయం ఏర్పడింది. పార్టీ కార్యక్రమాల్లో సమన్వయం లేకపోవడంతో ప్రభుత్వం చేపడుతున్న పథకాల సమాచారం సమర్థవంతంగా గ్రామస్థులకు చేరడం లేదు. ఇదే సమయంలో, మండలంలో నిర్మించిన సీసీ రోడ్ల నాణ్యతపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాంట్రాక్టర్లు క్యూరింగ్ సరిగ్గా చేయకపోవడం, పక్కన ఉన్న కాలువలు, లెవెలింగ్ లోపాలు వాహనదారులకు ప్రమాదం కలిగిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించాల్సిన నాయకులే, రాజకీయంగా అస్తిత్వం కోసం పరస్పరం పోటీ పడుతుండటంతో ప్రజాప్రయోజనాలు పక్కన పడుతున్నాయి. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్రమశిక్షణకే ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ, అతని సూచనలను స్థానిక నేతలు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వచ్చాయి. ఎల్లారెడ్డిలోనూ అక్రమ ఇసుక రవాణా, పోస్టర్లపై ఘర్షణలు చోటుచేసుకోవడం, అధికారులపై ఒత్తిడికి పాల్పడడం పార్టీలో శాంతిభద్రతలు, క్రమశిక్షణను దెబ్బతీస్తున్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముగింపు:

ఈ పరిణామాల మధ్య, కాంగ్రెస్ పార్టీ ఐక్యతను నిలబెట్టుకొని, కార్యకర్తలను సమన్వయం చేయాల్సిన అవసరం తీవ్రంగా కనిపిస్తోంది. ప్రభుత్వం చేపట్టిన పథకాలు నిజంగా ప్రజలకు చేరాలంటే, నాయకుల మధ్య సఖ్యత, స్పష్టత అవసరం. లేనిపక్షంలో గ్రూప్ రాజకీయాలు ప్రజల్లో అసహనాన్ని పెంచే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# అంబలి సేవకు రజతోత్సవ కిరీటం - ఎమ్మెల్యే చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభం



**నిర్వాహకులు: మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ.**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి పట్టణంలో ప్రతి వేసవికాలంలో ప్రజల కోసం నిర్వహించబడుతున్న ఉచిత అంబలి కేంద్రం ఈ ఏడాది 25వ ఏటకు అడుగుపెట్టింది. ఈ సందర్భంగా ఈ సేవా కార్యక్రమం సిల్వర్ జూబ్లీగా జరుపుకుంటోంది. ఈ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు ఘనంగా ప్రారంభించారు.

ఈ అంబలి కేంద్రం మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా నిరంతరంగా ప్రజలకు సేవలందిస్తోంది. ప్రజాసేవ పట్ల అంకితభావంతో, రాజకీయ ప్రేరణను మించిన మానవతా విలువలతో ఆయన చేపట్టిన ఈ కార్యక్రమం వేలాది మందికి వేసవి కాలంలో ఉపశమనం కలిగిస్తోంది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ .కుడుముల సత్యనారాయణ ప్రజల కోసం చేస్తున్న సేవ అభినందనీయం. ఈ తరహా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయి," అని అన్నారు.లి

అంబలి కేంద్రం ద్వారా రోజూ వేలాది మంది కూలీలు, పేదలు, రాహదారి ప్రయాణికులు తమ దాహాన్ని శాంతించుకుంటున్నారు. ఆరోగ్యకరమైన తాగునీరు, పోషకమైన అంబలి అందిస్తూ సమాజంతో మమేకమవుతున్న ఈ కార్యక్రమం మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనంగా మారింది.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి, వీరితో పాటు పలువురు ఎల్లారెడ్డి మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మహిళా అద్యక్షులు, పట్టణ వాసులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ వర్తక సంఘం 81 సభ్యులతో నూతన కమిటీ ఏర్పాటు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ వర్తక సంఘం కమిటీ సభ్యుల ఎంపిక చేసుకుని పూర్తి కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది ,స్థానిక గ్రాండ్ గాయత్రి హోటల్ నందు మార్కెట్ వ్యాపారస్తుడు, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ అధ్యక్షతన నూతన అధ్యక్షులు జారితి శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి గులాం సర్వర్ మున్న, కోశాధికారి మల్లూరి బాబురావు, ఆధ్వర్యంలో నూతన కమిటీని 81 మందితో ఏర్పాటు చేసుకున్నారు, మార్కెట్ వ్యాపారస్తులు కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, గులాం అఫ్జల్, మజీద్ అహ్మద్ బాబా, కర్ర వెంకన్న, పార్ష గోపి ,కర్ర నాగేశ్వర్ రావు, చింతాకుల సునీల్, దేవరపల్లి ఆనంద్ ,భిక్షపతి, సదానందం, ప్రతిపాదన మేరకు కమిటీ నిర్ణయించుకోవడం జరిగింది, కార్పొరేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఒక మంచి నిర్ణయంతో అన్ని వర్గాలకు అవకాశం కల్పిస్తూ జంబో కమిటీ ఏర్పాటు చేయడం సంతోషకరమైన నిర్ణయం అని మార్కెట్ను అన్ని విధాల అభివృద్ధి పదంలో ముందుకు నడిపించేట్టుగా స్థానిక నాయకులు మంత్రి వర్యులు వరంగల్ తూర్పు నియోజకవర్గం కొండా సురేఖ మురళీధర్ రావు సహాయ సహకారాలు తీసుకుంటామని, ఈ కమిటీ రానున్న ఐదు సంవత్సరాలు ఉంటుందని తీర్మానం చేసుకున్నామని అందుకు గాను అభివృద్ధి పథంలో మార్కెట్ సమస్యల విషయంలో అందర్నీ కలుపుకొని ముందుకు పోతామని చెప్పుకొచ్చారు,

ఈ కార్యక్రమంలో పిన్న మల్లేశం, జాల రాజేంద,ర్ భారతి వెంకన్న, మోయిద్ కర్ణాకర్, సూరం రాజేందర్ ,హరి,ప్రసాద్, రాజకుమార్ ,సుధాకర్, నాగరాజు, విజయ్, అనిల్, మినీ హోల్సేల్, 6ల6 ప్లాట్లు 158 మంది కాంప్లెక్స్, ఆకుకూరల వర్తకులు, పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పట్టణంలో దేవి హాస్పిటల్‌లో గైనకాలజీ విభాగంలో ప్రారంభించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్





నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని దేవి హాస్పిటల్ లో నూతనంగా ప్రవేశపెట్టిన గైనకాలజీ డిపార్ట్మెంట్ ను ప్రారంభించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్. ఈ సందర్భంగా దేవి హాస్పిటల్ నిర్వాహకులు మైపాల్ మాట్లాడుతూ ఎంతో అనుభవమున్న డాక్టర్ సుప్రీత ఆధ్వర్యంలో ఎన్నో సేవలు ప్రారంభిస్తున్నామని ఎల్లారెడ్డి ప్రజలు వినియోగించుకోవాలని అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రవేశపెట్టామని మైపాల్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాజీ కుడుములా సత్యనారాయణ , యువ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశమల్ల సాయిబాబా , కౌన్సిలర్ గాదే తిరుపతి పలువురు నాయకులు పాల్గొనడం జరిగింది.

# మాజీ మున్సిపల్ చైర్మన్ పరామర్శించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ మాజీ పద్మ శ్రీకాంత్ నానమ్మ పద్మ సాయవ్వ గత సోమవారం పరమదించడం జరిగింది. ఈరోజు శాసనసభ్యులు మదన్ మోహన్ పద్మ శ్రీకాంత్ ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మండల వర్కింగ్ పర్సెంట్ ఆశ మల్ల సాయిబాబా, కౌన్సిలర్ గాదె తిరుపతి, విద్యాసాగర్, ఫ్యాక్ట్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, పాల్గొనడం జరిగింది.

# పలు వేడుకల్లో పాల్గొన్న ఎల్లారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కొండాపూర్ నివాసులైన ఎంపీడీవో వెంకన్న కుమారుని రిసెప్షన్ నందు ఆహ్వానం మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు . వారితోపాటు మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సంతోష్, మాజీ జెడ్పిటిసి సామెల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్: మా రెడ్డి రజిత వెంకటరామిరెడ్డి.

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

జంగమయ్య పల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకట్రాంరెడ్డి లబ్ధిదారులకు చెక్కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రజిత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా సీఎం రిలీఫ్ ఫండ్ అయినా ,అభివృద్ధికి సంబంధించిన దైన, అన్ని విషయాలలో సహకరిస్తున్నాడని అలాంటి నాయకుడు ఎమ్మెల్యే గా ఉండడం ఎల్లారెడ్డి ప్రజల అదృష్టమని తెలియజేయడం జరిగింది.